నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 24, జూన్ 2024 పేజీలు: 04



## మహిళలపై దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి

- ఆదివాసీ మహిళ ఈశ్వరమ్మను ఆదుకోవాలని డిమాండ్
- ఈశ్వరమ్మకు కార్పొరేట్ వైద్యం అందే విధంగా చూడాలి
- మంత్రి జూపల్లి నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటనలా?
- బాధితురాలిని పరామర్శించిన దండోరా నేతలు..
- మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు రామన్న

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూన్ 23:

**తెలంగాణ రాష్ట్రంలో రోజు** రోజుకు ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు, మానభంగాలు, గృహహింసలు జరుగుతూనే ఉన్నాయని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ తెలిపారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఈశ్వరమ్మ ను మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ.. ఆరేండ్ల బాలికపై హత్య చేసిన సంఘటన మరువకముందే మరో సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో మొలచింతలపల్లిలో అమాయక ఆదివాసి చెంచు మహిళ పైన మానవ మృగాల పాశవిక దాడి చేసిన దుండగులపైన ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు ఉరిశిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ ఆయన చేశారు. ఇలాంటి ఘటన బాధాకరమని, ఆ కుటుంబాన్ని మిగతా 2లో..

## రేవంత్ చిత్రపటానికి చిన్నన్న పాలాభిషేకం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**పంటల రుణమాఫీ బిల్లుపై** క్యాబినెట్ మీటింగ్‌లో ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లెల చిన్నారెడ్డి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధిష్టాన సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ అమలు తీరును హర్షిస్తూ నగరాలు పట్టణాలు మండల కేంద్రాలు గ్రామాలలో బాణసంచా పేల్చి రైతులకు మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు జరపాలని ఆదేశించడంతో ఆదివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సంబరాలు జరిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి చిన్నారెడ్డి తో పాటు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల మిగతా 2లో..



## ఏరియా ఆస్పత్రి అంటే.. సొంతిల్లు కంటే శుభ్రంగా ఉండాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 23:

**మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి** సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. అధికారులతో కలసి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పూర్తిగా శుభ్రపరచి హాస్పిటల్ కి వచ్చే పేసెంట్స్ కి వారి వెంట వచ్చే వలెటర్స్ విశ్రాంతి తీసుకునే విధంగా ఉండేలా చెట్లను, బల్లాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పేసెంట్స్ కోసం తయారు చేసే బోజనాలను పరిశీలించారు. అతిత్వరలో ఏరియా ఆసుపత్రి మిగతా 2లో..





# రేవంత్ చిత్రపటానికి చిన్నన్న పాలాభిషేకం

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీనివాస్ రెడ్డి నాయకులు కమర్ మియా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ రాగి వేణు చీర్ల జనార్ధన్ చెన్న రాములు కోళ్ల వెంకటేష్ కౌన్సిలర్ పద్మా పరశురాం అక్తర్ అనీష్ మెంటపల్లి రాములు దివాకర్ యాదవ్ రోహిత్ జానకిరాముడు బాబా జానంపేట నాగరాజు వెంకటేశ్వర్ రెడ్డి భాస్కర్ అబ్దుల్లా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా ఆసుపత్రి అంటే సొంత ఇల్లు కంటే శుభ్రంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)

అంటే సొంత ఇల్లు ఎలా ఉంటుందో అంత శుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# అడవి పంది మాంసం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు..

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి
మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 23:

మధిర రేంజ్ పరిధిలోని బోనకల్ మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామ శివారులో అడవిపంది మాంసాన్ని గుర్తించటం జరిగింది.నిందితులుగా ఇద్దరినీ అదుపులో తీసుకొని కేసు నమోదు చేయటం జరిగింది.

1.వెంకన్న తండ్రి ముత్తయ్య , గ్రామం: నాగలవంచ

2.మొగిలి అద్దయ్య తండ్రి గోపయ్య, గ్రామం:చిరునోముల

ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో,మధిర శ్రీమతి విజయం లక్ష్మి, డివైఆర్ఓ శ్రీమతి వెంకట లక్ష్మి, సూరిబాబు,ఎఫ్బి ఓ, బోనకల్, విజయ్, సురేష్, రాజేందర్ ఉపేంద్రయ్య బీట్ ఆఫీసర్లు పాల్గొనటం జరిగింది.

# మహిళలపై దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నలుగురు వ్యక్తులు బాధిత మహిళ ఈశ్వరమ్మ పై పాశవికంగా దాడి చేసి అమావీయంగా ప్రవర్తించారని నీచులపై చట్టపరంగా శిక్షించాలని ఆయన కోరారు. మహిళల దగ్గరికి పోకుండా ప్రత్యేక చట్టం తీసుకువస్తే భయం ఉంటుందన్నారు. ఇలాంటి సంఘటనలు మరేక్కడ పునరావతం కాకుండా ఉండాలంటే, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరి రాములు మాదిగ, తెలంగాణ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతటి గోపి మాదిగ, తెలంగాణ దండోరా నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు డప్పు రవీందర్ మాదిగ, నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు మాంతటి భీమన్న మాదిగ, విజయ్ మాదిగ. దేవరపాగా నాగరాజు మాదిగ, పాదాల సాతాపూర్ మశన్న మాదిగ, రవిమాదిగ, నాయకులు జాన్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

**– కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దటి బాలరాజ్**



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)–చారకొండ వెంకటేష్ జూన్ 23:

రాష్ట్రంలో త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో గుద్దటి బాలరాజు అన్నారు. పేదల పట్ల అపారమైన గౌరవం పొంది ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు పిలిస్తే పలికే నాయకుడిగా నిరంతరం ప్రజా సేవలో లీనమై, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల నల్లమల ప్రాంతం ఉమ్మడి జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నప్పటి నుండి ప్రభుత్వ పాఠశాల హాస్టల్లో చదువుకొని ఉన్నత చదువులు చదివి, ఉస్మానియా యూనివర్శిటీలో డాక్టర్ గా ఎంబీబీఎస్ పట్టా పొంది, వైద్య సేవలు అందిస్తూన్నటువంటి ప్రజలు నాయకునిగా ప్రజా సేవలో ప్రజలకు సేవ చేస్తున్న గొప్ప మానవతా వాది డాక్టర్ వంశీకృష్ణ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేదలకు వైద్య సేవలు చేస్తున్న డాక్టర్ వంశీకృష్ణకు ఉన్నత చదువు చదివి విద్య పట్ల అనుభవం ఉన్న నాయకుడికి విద్యా శాఖ మంత్రి పదవి ఇస్తే తెలంగాణ వ్యాప్తంగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేస్తాడన్నారు. పేదల కష్టసుఖాలు తెలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అలాగే విద్యా సంస్థలు మెరుగుగా ఉండడంతలో శ్రద్ధతో ముందుకు పోతాడన్నారు. వెనుకబాటుకు గురైన నల్లమల ప్రాంతంలో విద్యా సంస్థలు, హాస్పిటల్ తేవడంలో మరింత ప్రయత్నం చేసి పేద వర్గాలకు న్యాయంగా నిలుస్తాడన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి అచ్చంపేట ప్రాంతానికి ఖచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ నాయకుడుగా మొదటినుండి పార్టీలో బలమైన నాయకుడిగా పనిచేస్తూ, నిబద్ధత కల్గిన నాయకునిగా, పట్టు విక్రమార్కునిలా పార్టీని వదలకుండా పార్టీ కష్టకాలంలో కూడా పనిచేస్తూ పార్టీకి అటు ప్రజలకు మనోధైర్యంగా ఉండి అచ్చంపేటలో అఖండ భారీ మెజార్టీతో ఎమ్మెల్యే గా వంశీకృష్ణ గెలవడం జరిగిందన్నారు. రాజకీయాల్లో ఆయన పెట్టుకున్న విద్యా, వైద్యం, ఇరిగేషన్, ఇండస్ట్రీస్ లలి విషయంలో అవన్నీ అనుకున్న లక్ష్యం జరిగి ప్రజలకు న్యాయం జరగాలంటే ఖచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని వారు తెలియజేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అత్యధిక మెజార్టీ 50వేల పైచిలుకు సాధించి పేదలనుండి ప్రేమఅనుభవలు పొందారని గుర్తు చేశారు.

# అంతర్గంగా దేవస్థానం చైర్మన్‌గా సత్యనారాయణ

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)–చారగొండ వెంకటేష్ జూన్ 23:

అంతర్గంగా దేవస్థాన నూతన కమిటీ చైర్మన్గా పోల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయా గ్రామాల కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం అమ్రాబాద్ మండల సమీపంలో ఉన్న అంతర్గంగా దేవస్థానం ఎన్నికలు దేవాలయం ఆవరణలో జరిగాయి. ఈ నూతన కమిటీకి చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఈ సమావేశానికి హాజరయ్యారు. స్వయంభుగా వెలసిన లింగమయ్య స్వామి కొండల మధ్యలో ఉమామహేశ్వర దేవస్థానం వలె అంతర్గంగా దేవస్థానం కొండలలో నుండి చల్లటి నీటి ధార శివుని పైనుండి వస్తుందనీ ఇలాంటి పవిత్రమైన ఆలయంలో నన్ను చైర్మన్గా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతర్గంగా అభివృద్ధికి తోడ్పడుతూ.. నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకత కృతజ్ఞతలు సత్యనారాయణ తెలిపారు.. ఈ యొక్క దేవస్థానానికి గత పది సంవత్సరాల నుండి అహర్నిశలు పనిచేస్తున్న అమ్రాబాద్ మండలానికి చెందిన పోల సత్యనారాయణ ను ఆలయ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా సభ్యులను ప్రతి గ్రామం నుండి ఇద్దరి చొప్పుల తీసుకుంటున్నట్లు పూల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు సంబు వెంకటరమణ, మాజీ వైస్ ఎంపీపీ శంభు శోభ, జయమ్మ, ఆయుర్వేదిక్ డాక్టర్, ఆలయ పూజారి ఇదయ్య, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



# బాలికల పూర్తి చదువు.. దేశ భవితకు వెలుగు



◆ పూరీ పఢాయీ దేశ్ కీ భలాయీ

◆ 7 వారాల క్యాంపెయిన్ ప్రారంభించిన సిఆర్‌వై..

(నేటి ఫోకస్ ప్రతినిధి)

మాది ముఖేష్,బోనకల్లు జూన్ 23:

బాలికల విద్య పట్ల సామాజిక వైఖరిని మార్చడానికి, అవగాహన పెంపొందించడానికి సి ఆర్ వై – చైల్డ్ రైట్స్ అండ్ యు (సి ఆర్ వై – చైల్డ్ రైట్స్ అండ్ యు)దేశ వ్యాప్తంగా ఏడు వారాల పాటు పూరీ పఢాయీ దేశ్ కి భలాయీ అనే క్యాంపెయిన్ ను ప్రారంభించింది. బాలికల సంపూర్ణ విద్య ప్రాధాన్యతను చాటిచెప్పడం, లింగ అసమానతలను పరిష్కరించడంలో వివిధ వర్గాల వారిని భాగస్వామ్యం చేయడం ద్వారా బాలికలను సాధికారం చేయడం, వారు ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తి చేసేలా చూడటం, తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడేలా కృషి చేయడం ఈ క్యాంపెయిన్ లక్ష్యం. దేశ వ్యాప్తంగా ఇప్పటికీ లక్షలాది మంది బాలికలు పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారు. చాలా మంది బాలికల చదువు 10వ తరగతిలోపే ఆగిపోతోంది. ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి వరకు చేరుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో భారతదేశపు ప్రముఖ బాలల హక్కుల స్వచ్ఛంద సంస్థ క్రై – చైల్డ్ రైట్స్ అండ్ యు ఏడు వారాల దేశవ్యాప్త అవగాహన, కార్యాచరణ క్యాంపెయిన్ పూరీ పఢాయీ దేశ్ కీ భలాయీ ని ప్రారంభించింది. తెలంగాణలో మేడ్చల్, ఖమ్మం– రెండు జిల్లాల్లో సోమవారం నుండి ఈ క్యాంపెయిన్ ప్రారంభమవుతుంది. అలాగే భారతదేశంలోని 20 రాష్ట్రాల్లో సి ఆర్ వై ప్రాజెక్టులు కొనసాగుతున్న జిల్లాల్లోనూ ఈ క్యాంపెయిన్ మొదలవుతుంది. భారతదేశంలో చిన్నారులందరికీ 14 సంవత్సరాల వయస్సు వరకు సార్వత్రిక విద్యను అందించడానికి ఉద్దేశించిన ఉచిత నిర్బంధ విద్యా హక్కు (ఆర్టిఇ) చట్టం అమలులోకి వచ్చి ఈ ఏడాది ఏప్రిల్ నెలకు 15 ఏళ్లు అయింది. సమాన విద్య సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్ డి జి లక్ష్యం – 4) అనుగుణంగా 2030 నాటికి సార్వత్రిక, ఉచిత, నాణ్యమైన విద్యను బాలబాలికల 18 సంవత్సరాల వయస్సు వరకు విస్తరించాలని జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఇప్పటికీ చాలా మంది పిల్లలు, ముఖ్యంగా బాలికలు మాధ్యమిక (సెకండరీ), ఉన్నత మాధ్యమిక (హయ్యర్ సెకండరీ) విద్యకు దూరంగా ఉన్నారు. యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యు డి ఐ ఎస్ ఈ) 2021–22 నివేదిక గణాంకాల ప్రకారం భారతదేశంలోని ప్రతి ఐదుగురు బాలికలలో ముగ్గురు మాత్రమే ఉన్నత మాధ్యమిక స్థాయికి చేరుతున్నారు.





### ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలి..

ఈ సమస్యలను అధిగమించడానికి, సి ఆర్ వై ఈ ఏడాది జూన్ 24న పూరీ పఢాయీ దేశ్ కీ భలాయీ క్యాంపెయిన్ ప్రారంభిస్తున్నది. భారత స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 వరకు ఈ క్యాంపెయిన్ కొనసాగుతుంది. ఈ క్యాంపెయిన్ ప్రాధాన్యత గురించి సీఈఓ పూజా మార్వాహ్ మాట్లాడుతూ "బాలికలకు ఉన్నత మాధ్యమిక (హయ్యర్ సెకండరీ) విద్య లభించేలా చూడడం వారి సాధికారతకు మాత్రమే కాదు, దేశాభివృద్ధికీ చాలా కీలకం. ప్రాథమిక విద్య తర్వాత కూడా బాలికల చదువు కొనసాగేలా మద్దతు ఇవ్వడానికి నిర్దిష్ట కార్యాచరణ, లక్షిత జోక్యాలు అవసరం. బాలికల విద్యకు తగినన్ని నిధులు కేటాయించడం, ఆర్థిక ప్రోత్సాహకాలు అదించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు.. సమాజం పాలుపంచుకునేలా చేయాల్సి ఉంటుంది. బాల్య వివాహ నిరోధక చట్టాలను కూడా పటిష్టంగా అమలు చేయాలి. అయితే, బాలికల సంపూర్ణ విద్యకు సంబంధించి సామూహిక అవగాహన పెంపొందకుండా, దాని ఆవశ్యకత సామాజికంగా ప్రతిధ్వనించకుండా ఇవేవీ సాధ్యం కావు." అని అన్నారు. బాలికలు ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ చదువు పూర్తి చేయడం వల్ల సానుకూల ప్రభావాలను పూజ మార్వాహ్ నొక్కిచెప్పారు. "బాలికలకు ఉన్నత మాధ్యమిక విద్యను అందించడం వల్ల.. వారికి బాల్యవివాహాలు జరగవు. ఆ తర్వాత పెళ్లయి, తల్లయినపుడు.. ఆ తల్లీబిడ్డల ఆరోగ్యాలు మెరుగుగా ఉంటాయి. అంతేకాదు దీర్ఘకాలంలో అధిక ఆర్థిక రాబడులు లభిస్తాయి. ఇంకా, బాలికలు అదనంగా చదువుకునే ప్రతి ఒక్క విద్యా సంవత్సరం.. సంఘటిత రంగంలో భారి ఉత్పాదక భాగస్వామ్యాన్ని పెంచుతుంది. వారి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుంది. తద్వారా తరాలతరబడి కొనసాగుతున్న పేదరిక చక్రం విచ్ఛిన్నమవుతుంది." అని ఆమె తెలియజేశారు.

### అధిగమించాల్సిన అడ్డంకులు..

చదువులో బాలికలు ముందుకు సాగడానికి ఆటంకం కలిగిస్తున్న అడ్డంకుల గురించి సిఆర్ఐ సౌత్ రీజనల్ డైరెక్టర్ జాన్ రాబర్ట్స్ వివరిస్తూ "సామాజిక–ఆర్థిక సవాళ్లు, సాంస్కృతిక కట్టుబాట్లు, లింగ వివక్ష, బాల్య వివాహాలు, పాఠశాల సదుపాయాల కొరత, దూరం ప్రయాణించాల్సి రావడం, బాలికల భద్రత సమస్యలు.. ఇవన్నీ బాలికలు చదువు పూర్తి చేయకుండా అవరోధాలు కల్పిస్తున్నాయి. ఈ అడ్డంకులు అధిక డ్రాప్ అవుట్ రేట్ పెరగడానికి దారితీస్తాయి. బాలికలు బాల కార్మికులుగా మారడానికి, వారి బాల్య వివాహాలకు, టీనేజ్ గర్భాలకు తోడ్పడతాయి. బాలికల దోపిడీకి, వారిపై అకృత్యాలకు, అక్రమ రవాణాకు కూడా ఎక్కువ అవకాశం కల్పిస్తాయి."

అని అన్నారు. సిఆర్ వై ప్రారంభించిన "పూరీ పఢాయీ దేశ్ కీ భలాయీ" క్యాంపెయిన్ లక్ష్యాలను జాన్ రాబర్ట్స్ వివరించారు: సి ఆర్ వై తన భాగస్వామి సంస్థలతో కలిసి మా కార్యాచరణ ప్రాంతాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, మాధ్యమిక, మాధ్యమికోన్నత విద్యలో బాలికల నమోదు పెంచడానికి, ఆయా తరగతుల్లో వారు కొనసాగేలా చూడటానికి కృషి చేస్తుంది. పిల్లలు, వారి తల్లిదండ్రులు, కుటుంబాలు, విద్యావేత్తలు, సమాజంలోని సభ్యులు, ప్రభావశీలురు, ప్రభుత్వ అధికారులు, వివిధ స్థాయిల్లోని విద్యార్థులు, మీడియా సంస్థలు, కార్పొరేట్ సంస్థలతో పాటు.. ప్రజలందరినీ నిమగ్నం చేయడం ద్వారా బాలికల సంపూర్ణ విద్య ఆవశ్యకతపై విస్తృతమైన అవగాహన కల్పించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం." అని తెలిపారు.



## కంటోన్మెంట్ ప్రాంతానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

◆ కంటోన్మెంట్ ప్రజలకు రుణపడి ఉంటా: ఈటెల

◆ భానుకా నర్మద మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈటెలకు ఘన సన్మానం

◆ నేడు ఢిల్లీలో ఈటెల ప్రమాణస్వీకారనికి కంటోన్మెంట్ నుండి ఢిల్లీకి ప్రయాణం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 23:

కేంద్ర సంక్షేమ పథకాలతో ప్రజలకు మరింత చేరువై, వచ్చే సాధారణ ఎన్నికలలో తెలంగాణలో కమలం జెండా ఎగరవేస్తామని, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన అనంతరం కంటోన్మెంట్ 6వ వార్డు సీతారాంపురంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు భానుక నర్మదా మల్లికార్జున్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభకు ఈటెల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు స్థానిక ప్రజలు ఈటెల రాజేందర్ కు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... కుటుంబ పార్టీల మాదిరిగా వారసత్వ రాజకీయాలను బాజాపా ప్రోత్సహించదని అన్నారు. భాజపాలో కీలక నాయకులకు అన్ని వర్గాల వారికి సముచిత స్థానం లభిస్తుందని ఆయన తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశ తిలక్, కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షులు రామకృష్ణ, బాణాల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరేపల్లి పరశురామ్, అజిత్ కళ్యాణ్, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, బిజెపి శంకర్, ఇటికే శ్రీ కిషన్, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు స్థానిక కాలనీ బస్తీ వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి

వేములపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)–జూన్ 23 :

పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మంగా తీసుకున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం రోజున వేములపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేటట్లు చూసుకోగలరని మండల ప్రజలను ఆయన కోరారు.










# అర్జున అవార్డు గ్రహీతకు ఎమ్మెల్యే శ్రీగణేష్ సన్మానం

- అర్జున అవార్డు రావడం కంటోన్మెంట్‌కే గర్వకరణం
- క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తా: ఎమ్మెల్యే శ్రీ గణేష్
- బస్తీలలో పర్యటిస్తూ బస్తి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 23:**

కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 5వ వార్డు ఇంద్రపురి రైల్వే కాలనీలో అర్జున అవార్డు గ్రహిత, గన్ షూటింగ్ లో వరల్డ్ ఛాంపియన్ అయిన, ఈషా సింగ్ ప్యారీస్ లో జరగబోయే 2024 ఓలంపిక్స్ లో భారతదేశం తరుపున సెలెక్ట్ అయిన సందర్భంగా, ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై, ఈషా సింగ్ ను అభినందించారు. కంటోన్మెంట్ నుండి ఓలంపిక్ కి సెలెక్ట్ అవ్వడం స్థానిక ఎమ్మెల్యేగా నాకు చాలా ఆనందాన్ని కలిగించింది అని కొనియాడారు. ఒలంపిక్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కంటోన్మెంట్ కు, తెలంగాణ రాష్ట్రానికి మరియు దేశానికి గొప్ప పేరు తేవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఈషా సింగ్ కు ఇంతటి ప్రోత్సాహం అందించిన కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం చేస్తానని ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అంతర్జాతీయ క్రీడలలో పాల్గొనే క్రీడాకారిణి కలవడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని శ్రీ గణేష్ అన్నారు. నియోజకవర్గంలోని వివిధ వార్డులో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని 5వ వార్డు పంచవతి కాలనీ, 7వ గాంధీనగర్ లో పర్యటించి బస్తి సమస్యలను అడిగి తెలుసుకోని స్వయంగా ఎమ్మెల్యేనే బుక్ లో నోట్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంద్రపురి రైల్వే కాలనీ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్, సచిన్ సింగ్, డాక్టర్ పద్మాకర్, శ్రీమాతా రాణి, పార్టీ నాయకులు తేలు కుంట సతీష్, సంతోష్ యాదవ్, కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్, మరియు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి కృషి

**పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 23:**

రైతు సంక్షేమం కోసం తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తుందని ఎంపిపి ఎర్ర సబితవెంకన్న, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తామని వారు పేర్కొన్నారు. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడు దేశ వ్యాప్తంగా రూ.60 వేల కోట్లు రైతు రుణాలు మాఫీ చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాతి అని, రైతు రుణమాఫీపై మంత్రి మండలిలో నిర్ణయం తీసుకోవడం చాలా సాహసోపేతమైన చర్య అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం వలన అప్పులో కూరుకున్న రైతులు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, ఓరిగంటి సతీష్, నాయకులు తోటకూరి శ్రీనివాస్, వెంకన్న నాయక్, గద్దల ఉప్పలయ్య, దుంపల ఉప్పలయ్య, జగ్గు నాయక్, దంతాలపల్లి ఉపేందర్, మద్దెల యాకన్న, బండారి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.





# మాజీ కౌన్సిలర్ కోడిరెక్క అమృతం 21వ వర్థంతి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 23:**

మిర్యాలగూడ పట్టణంలోని వినోబానగర్ నందు మాజీ కౌన్సిలర్ స్వర్గీయ శ్రీ కోడిరెక్క అమృతం 21వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడిరెక్క అమృతం గొప్పతం వారి కుటుంబం పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ అభిమానం, వారి బాటలో నడిచే కౌన్సిలర్ స్వర్గీయ శ్రీ కోడిరెక్క విజయ్ కుమార్ లో చూశానని అన్నారు. వారి స్ఫూర్తితో ప్రతిఒక్క నాయకులు ప్రజలకు మేలు చేసే విధంగా పాలన చేయడం నేర్చుకోవాలని అన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.







# ఆపదలో ఉన్నవారికి తక్షణ వైద్య సేవలు అందించడమే ధ్యేయం

- బాధితులకు 193 రోజుల్లో 105 ఎల్‌ఓసిలు ఇప్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):**

అనారోగ్యం బారిన పడి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 193 రోజులు గడవగా 105 ఎల్‌ఓసిలు అందజేసి ఆదుకున్నానని తెలిపారు. సేవే పరమావధిగా భావించి ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తనను నేరుగా సంప్రదిస్తే ఆదుకుంటానని హామీ ఇచ్చారు.



## డాక్టర్ పూరి సురేష్ శెట్టికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి పట్టణానికి చెందిన వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు, డాక్టరేట్ గ్రహీత డాక్టర్ పూరి సురేష్ శెట్టిని ఆదివారం హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కరోనా సమయంలో పోలీసులు, జర్నలిస్టులకు ఆనందయ్య మందు ను విరివిగా పంచి తన సేవలను కొనసాగించడంతో తమిళ నాడుకు చెందిన ఆసియా కల్చరల్ యూనివర్సిటీ వారు తన కు డాక్టరేట్ వార్డును ఇచ్చారని ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పూరి సురేష్ శెట్టి సేవలను గుర్తిస్తూ శాలువా కప్పి అభినందించారు. భవిష్యత్తులో సమాజ సేవకు మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా సెంట్రల్ సిటీ ఉపాధ్యక్షురాలు అనురాధ గోవిందు గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సురేందర్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపక అందుకున్న వేములపల్లి జడ్పిటిసి ఇరుగు మంగమ్మా వెంకటయ్య

**వేములపల్లి, (నేటి ఫోకస్ న్యూస్ జిల్లా బ్యూరో)–జూన్ 23:**

శనివారం రోజున నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో వేములపల్లి జడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య పాల్గొనడం జరిగింది జడ్పిటిసి ల పదవి కాలం ముగుస్తుండడంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భావనల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా వేములపల్లి జడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య మోమెంటో తో సన్మానం చేసి సత్కరించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మరియు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారు మరియు జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.





### అంబేద్కర్ మార్కెట్ యార్డ్‌కు తలసాని శంకర్ యాదవ్

# సేవలు చిరస్మరణీయం

- మార్కెట్ యార్డులో తలసాని శంకర్ యాదవ్ జ్ఞాపకార్థంగా అన్నదానం
- తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 23:**

బోయిన్ పల్లి అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డ్, వర్తక వాణిజ్య కార్మిక సంఘం అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ మార్కెట్ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీ గణేష్



లు తెలిపారు. తలసాని శంకర్ యాదవ్ ఇటీవల మరణించగా, ఆయన జ్ఞాపకార్థంగా శంకర్ యాదవ్ సోదరుడు నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో, ఆదివారం బోయిన్ పల్లి మార్కెట్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శంకర్ యాదవ్ చిత్రపటానికి, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీ గణేష్, మార్కెట్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, పాలక మండలి సభ్యులు గిరిధర్, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, ప్యారసాని శ్యామ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్, దేవులపల్లి శ్రీనివాస్, సంకి రవీందర్, సంతోష్ యాదవ్, మార్కెట్ యార్డ్ కమిషన్ ఏజెంట్ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... కార్మికులకు అన్నివేళలా అండగా నిలిచిన శంకర్ యాదవ్ మరణం తమను తీవ్ర దుఃఖానికి గురి చేసిందని నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ముఖ్య నేతలు, హమాలీలు పాల్గొన్నారు.

---





# క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం

- కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్
- కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మెన్ జంపన ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 23:**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటుందని, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మెన్ జంపన ప్రతాప్ తెలిపారు. ఆదివారం ఒలింపిక్ డే సందర్భముగా సికింద్రాబాద్ జింఖానా మైదానం నుండి ఎల్బీ స్టేడియం వరకు జరిగే ఒలింపిక్ రన్ లో



హైదరాబాద్ జిల్లా యూవజన క్రీడావిభాగం అభివృద్ధి అధికారి సుధాకర్, అంతర్జాతీయ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్, ఇతర క్రీడాకారులతో కలిసి జంపన ప్రతాప్ ఒలింపిక్ రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భముగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ప్రతియేడు క్రీడాకారులతో క్రీడాశిక్షకులతో కలిసి ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించే ఒలింపిక్ రన్ లో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుకుమార్ గౌడ్, మునిరాజ్, జయరాజ్, జగదీష్, అరుణ్ యాదవ్, జంపన రవి, జంపన రాజేష్, సాయిబాబా యాదవ్, ముఖేష్, వివిధ క్రీడా శిక్షకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేద్దాం

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వరంగల్‌లో జూలై 7న నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేద్దామని జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహారాజ్ పిలుపునిచ్చారు. రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు, ఎస్సీలలోని అన్ని ఉప కులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు మందకృష్ణ మాదిగ పురుడు పోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం జూలై 7 నాటికి 30 సంవత్సరాలు కావస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆ ఉద్యమం ఆవిర్భవించిన నాటి నుండి కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజా సమస్యల మీద దులు వికలాంగులు వితంతువులు పింఛన్ల పెంపు చిన్నారులకు గుండె జబ్బుల ఉచిత వైద్యం కోసం చేసిన పోరాటమే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారి తీసిందని గుర్తు చేశారు. తమ లక్ష్యసాధన అయినటువంటి ఎస్సీ వర్గీకరణకు అతి త్వరలోనే నూతనంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సి వర్గీకరణకు శ్రీకారం చుట్టాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరూ నల్ల చొక్కా, నల్ల ప్యాంటు డ్రెస్ కోడ్‌తో కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంధం గట్టయ్య, గట్టు స్వామి మాదిగ, ఎడవల్లి భాస్కర్, చెన్నయ్య మాదిగ, శేఖర్, చెన్నయ్య మాదిగ, కృష్ణయ్య, శ్రీనివాసులు, యాది మాదిగ, నాగరాజు మాదిగ, నాగన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ రద్దు చేసి బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

నీట్ పరీక్షను రద్దుచేసి బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా బిజెపి పాలిత రాష్ట్రాలైన బీహార్ హర్యానా తదితర రాష్ట్రాల్లో పేపర్లు లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ చేసి ఒక్కో విద్యార్థి నుండి 30 లక్షల వరకు వసూలు చేసి 720 మార్కులు వచ్చేలా ప్రయత్నించారని గుర్తు చేశారు. అలాగే బొగ్గు బ్లాకుల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా దర్శి వర్గ ఎండి. జబ్బార్, వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బి బాల్ రెడ్డి, ఏ. లక్ష్మీ పాల్గొన్నారు.








# కార్మికుల ఐక్యత కోసమే ఐఎన్‌టియుసి కార్మిక బాట

- ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో మరింత బలోపేతం
- ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కార్మికుల ఐక్యత కోసమే ఐఎన్టియుసి ఫెడరేషన్ కార్మిక బాట పట్టిందని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందిహిల్స్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి అధ్యక్షతన వనపర్తి జిల్లా వివిధ రంగాల కార్మిక సంఘాల అధ్యక్షులు, నాయకులతో జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మురహరి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా వనపర్తి జిల్లాలో అతిపెద్ద సమస్య ఆటోనగర్ సమస్య ఉందని హైదరాబాద్ స్థాయి కంటే ఎక్కువ మొత్తంలో కిరాయిలు వ్యాపార సముదాయముల అడ్వాన్స్ లు ఉన్నాయని మెకానిక్ కార్మికుల కోసం గతంలో ఇచ్చిన ఆటోనగర్ స్థలాన్ని మరోసారి మాకు అందజేసేలా ప్రయత్నం చేయాలని మెకానికల్ రంగ కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణ్య రెడ్డి , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి నర్మద రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గిరిజ, జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మేరావత్ లక్ష్మన్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, ఒగ్గు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రముఖ వైద్యులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ రమేష్ బాబు లను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదివారం వనపర్తి లోని వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. ఇటీవల వైద్యులు వేర్వేరు సమయాల్లో గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది వారి నివాసాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వారి నివాసాలకు పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో కోలుకొని ప్రజలకు మరింత కాలం వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

